# ప్రయాణం

**- ఎం. మస్తాన్ రెడ్డి**





"ఇక్కడే చూసుకోండి మహాప్రభో! ఈ పక్క అరలో షేవింగ్ కిట్, దాని పక్కనే పేస్టూ, బ్రష్షూ పెడుతున్నాను. ఈ మూల పెరుగు అన్నం కలిపిన టిఫిన్ బాక్సు ఉంచాను. స్పూన్ మాత్రం పక్కన జిప్ అరలో పెడుతున్నాను. రైల్లో మధ్యలో తినేందుకు నాలుగు యాపిల్స్ పెడుతున్నాను. పోయినసారి కేంప్‌కి వెళ్లినప్పుడు మీరు సరిగా చూసుకోకుండా, అది పెట్టలేదు...ఇది కనబడ లేదు...అంటూ రాగాలు తీశారు. వింటున్నారా? నా మటుకు నేను వాగడమేనా?" అంది అర్ధాంగి బేగ్ సర్దుతూ. నాలో చలనం లేకపోవడంతో "కనీసం తలన్నా ఆడించండి" అంది.

"జుత్తు దువ్వు కుంటున్నాను కదా! తల ఎలా ఆడించేది?" అన్నాను.

"తల మీద నాలుగు వెంట్రుకలు లేవుగాని జుత్తుట...జుత్తు...గొప్పలకేం తక్కువలేదు. సరేగాని ఈసారైనా ప్రయాణం ప్రశాంతంగా సాగించండి. ఎవరితోనూ పేచీలు, గొడవలూ పెట్టుకోకండి" అంది సర్దిన బ్యాగ్ నాకు అందిస్తూ.

బ్యాగ్ అందుకొని 'అలాగేలే' అన్నట్లు మా ఆవిడవైపు చూసి బయటకొచ్చి ఆటో ఎక్కాను.

* * *

స్టేషన్‌కు చేరుకునేటప్పటికి జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ఒకటో నంబర్ ప్లాట్‌ఫారమ్ మీదుంది. సీటు దొరకడం కష్టమేమో అనుకుంటూ నాలుగైదు బోగీలు దాటి జనం పలుచగా వున్న ఒక బోగీలో ఎక్కాను. సీటుకోసం వెదికాను. ఒకే కుటుంబానికి చెందినవాళ్లలా వున్నారు. సీట్ల మీద సంచులు, వైరుబుట్టలు, న్యూస్‌పేపర్లు పెట్టి, ఎనిమిది మంది కూర్చునే సీటులో నలుగురే ఉన్నారు. ఓ యాభై ఏళ్ళు దాటిన వృద్ధురాలు, భారీ కాయంతో ఇద్దరికి సరిపడా సీట్లో ఒక్కతే కూర్చుంది. ఎదురు సీట్లో ముప్పై అయిదు నలభై ఏళ్ల మధ్య వయసున్న గృహిణి, పదేళ్ల బాబు, పన్నెండేళ్ళ పాప అటూ ఇటూ కూర్చున్నారు.

## అదితి ఆరాటం

ఆర్తీ అగర్వాల్ చెల్లెలు అదితీ అగర్వాల్‌కు కూడా తెలుగులో టాప్ స్థానానికి ఎదగాలని తపన ఉంది కాబోలు. ఇంకా తొలిచిత్రం పూర్తికాకముందే మిగతా అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది. రాఘవేంద్రరావు రూపొందిస్తున్న 'గంగోత్రి' చిత్రం ద్వారా అదితి పరిచయం అవుతోంది. ఈ సినిమా ద్వారా అల్లూ అరవింద్ కుమారుడు అర్జున్ హీరోగా పరిచయం అవుతున్నాడు. అక్క, ఆర్తీ అగర్వాల్‌తో కలిసి సినీ ప్రముఖులతో పరిచయాలను పెంచుకునే పనిలో బిజీగా ఉందట అదితి.



వయస్సున్న గృహిణి, పదేళ్ళ బాబు, పన్నెండేళ్ళ పాప అటూ ఇటూ కూర్చున్నారు.

"కాస్త సర్దుకుంటారా?" అన్నాను.

"జాగా లేదండీ! మావాళ్ళు బయటికెళ్లారు...వచ్చేస్తారు" అంది భారీకాయం. శరీరస్థాయిలోనే వుంది ఆమె గొంతు కూడా.

నా బేగ్‌పైన లగేజీ పెట్టే చోట సర్ది కిటికీ పక్కనే వున్న సింగిల్ సీట్ దగ్గర నిల్చున్నాను. నేను గమనించలేదనుకుని ఆడవాళ్లిద్దరూ ఏదో విజయాన్ని సాధించినట్లు నవ్వుకున్నారు. నాలాగే కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కిన మరో నలుగురు ప్రయాణికులు సీట్లు దొరక్క అటూ ఇటూ చూస్తూ నిల్చున్నారు.

రైలు కదిలే సమయానికి అరవయ్యేళ్ళు పైబడిన ముసలాయన, ఓ మధ్య వయస్సున్న వ్యక్తి లోపలికొచ్చి ఆ పిల్లల పక్కన కూర్చున్నారు. ముసలాయన ఆ వృద్ధురాలి 'ఆయన' అని, మధ్య వయస్కుడు ఆ గృహిణికి భర్తతో పాటు ఆ ఇద్దరి పిల్లలకూ తండ్రి అని గ్రహించడానికి నాకు అట్టే టైము పట్టలేదు. మగవాళ్ళిద్దరూ సీట్లలో కూర్చోగానే, నా తరువాత ఎక్కిన నలుగురిలో ఇద్దరు చొరవ చేసి పిల్లల్ని అటు జరిపి ఒకడూ, ఎదురు సీట్లో మధ్య వయస్కుని పక్కన మరొకరు సర్దుకుని కూర్చుండిపోయారు.

నేను చొరవ చేయలేకపోయినందుకు నాలో నేను బాధ పడుతూనే "నేను ముందే అడిగాను కదా!...రావలసిన వాళ్లు ఇద్దరుంటే నలుగురి సీట్లు ఆక్రమించి జాగా లేదని దబాయించారు!" అన్నాను పెద్దామె వైపు చూస్తూ.

"అవునండీ! తెల్లవారు జామున అయిదింటికల్లా స్టేషన్‌కొచ్చి, కష్టపడి సీట్లు సంపాదించాం. విజయవాడ వరకూ వెళ్లాలి. ఇరుక్కుని ప్రయాణం చేయడం మా వల్ల కాదు" సీట్లో కాస్త అటూ ఇటూ కదిలి ముగ్గురు కూర్చునే స్థలాన్ని ఆక్రమించి తెగేసి చెప్పింది ఆ పెద్దామె. ఆమె మాట తమకు వేదవాక్కు అన్నట్లు మగాళ్లిద్దరూ నావైపు జాలిగా చూశారు తప్ప సర్దుకోమని కాస్త సీట్లోంచి జరగలేదు.

అనకాపల్లి స్టేషన్ దాటడంతో సింగిల్ సీట్లో కూర్చున్న వ్యక్తి దిగిపోతూ "ఇక్కడి కూర్చోండి మాస్టారు" అన్నాడు.

"థ్యాంక్స్" అంటూ అతనికి కృతజ్ఞతలు చెప్పి ఆ సీట్లో సెటిలయ్యాను. విజయగర్వంతో ఆ కుటుంబ సభ్యులవైపు చూశాను. నాకు సీటు దొరికినందుకు మగవాళ్లిద్దరి కళ్లల్లో కాస్త ఊరట కనిపించింది.

"మీరు విజయవాడేనా?" ముసలాయన మాట కలిపే ప్రయత్నం చేస్తూ అడిగాడు.

"కాదండీ! ఇంకా పైకెళ్ళాలి" కూర్చునేందుకు జాగా ఇవ్వలేదన్న ఉక్రోషంతో ముక్తసరిగా జవాబిచ్చాను.


"ఈ రైలు విజయవాడ వరకూ మాత్రమేనండీ వెళ్లేది" భారీకాయం పెద్దామె కలుపుగోలుగా పలకరించింది తమ సీటును ఆక్రమించలేదన్న ఆనందంతో.


నేను బదులివ్వలేదు. కిటికీలోంచి బయటకు చూస్తూ ఆమె ప్రశ్న విననట్లు నటించాను.

రైలు ప్రయాణం చిత్రమైనది. రైలు ఎక్కగానే మనం కూర్చున్న సీటు మనదవుతుంది. మనం దిగిపోగానే అది మరొకరిది అవుతుంది. ఈ మధ్యలో ఆ సీటుకోసం మనుషులు తగవులాడుకున్న సంఘటనలు, తలలు పగులగొట్టుకున్న సందర్భాలూ ఉన్నాయి. పగలు పెంచుకుని శాశ్వతంగా శత్రువులైన వారున్నట్లే, మనసులు కలిసి మంచి మిత్రులైన వారూ ఉన్నారు. ప్రేమించి పెళ్ళి చేసుకున్న యువతీ యువకులున్నారు. మాటా మాటా కలిసి సంబంధాలు కలుపుకుని వియ్యంకులైన వారూ ఉన్నారు. నా ప్రయాణాల్లో ఇటువంటి సంఘటనలు ఎన్నో చూశాను.

రైలు తుని స్టేషన్ దాటింది. కంపార్ట్‌మెంట్‌లో జనం పల్చబడ్డారు. నేను సీట్లో రిలాక్స్ అయి బేగ్‌లోంచి శ్రీశ్రీ పుస్తకం తీసి చదవడం ప్రారంభించాను.

ఇంతలో ఓ పదేళ్ల కుర్రాడు కంపార్ట్‌మెంట్





## పెళ్ళికి ముందే...?

'కంపెనీ' చిత్రంతో నటుడిగా ఎనలేని పాపులారిటీని సంపాదించుకున్న వివేక్ ఓబెరాయ్ తన ప్రేయసి గుర్‌ప్రీత్‌తో రంగరంగ వైభవంగా ఎంగేజ్‌మెంట్ జరుపుకున్న విషయం తెలిసిందే. అయితే వీరిద్దరి మధ్యా ఎలాంటి అపార్థాలు తలెత్తాయో తెలియదు కానీ, వాళ్ళు పెళ్ళికి ముందే విడిపోయారు. ఒకవేళ అమీర్‌ఖాన్, అతని భార్య రీనా దత్తాను చూసి భయపడ్డారా?

తుడుచుకుంటూ వచ్చి "కాళ్ళు జరపండి" అన్నాడు.

'గాలికి ధూళికి పెరిగే పాపలు జాతికి తీరని అవమానం'...శ్రీశ్రీ వాక్యం గుర్తొచ్చింది నాకు. పాపం! బాల్యంలోనే బతుకుపోరాటం.

"చెప్పులు జాగ్రత్త అమ్మాయ్! దొంగ వెధవలు. కాస్త ఏమరుపాటుగా వుంటే ఎత్తుకుపోతారు" పెద్దామె హెచ్చరించింది.

'ఈమెకు మనుషుల మీద బొత్తిగా నమ్మకం లేనట్లుంది' అన్నట్లు ఓసారి ఆమెవైపు చూసి మళ్లీ చూపులు పుస్తకంలోకి మరల్చాను.

"మా అబ్బాయి, కోడలండీ! అబ్బాయి చిన్న చిన్న గవర్నమెంట్ కాంట్రాక్టులు చేస్తుంటాడు. మనవడూ, మనవరాలు. మొన్నటి కాంట్రాక్ట్‌లో కాస్త ఎక్కువ మిగిలేటట్టు చూస్తే అమ్మవారికి ముక్కు పుడక చేయిస్తానని బెజవాడ కనకదుర్గమ్మతల్లికి మొక్కుకున్నాను. తల్లి చల్లగా చూసింది. ఆశించిన దానికంటే ఎక్కువే మిగిలింది. అందుకే తల్లి దర్శనం చేసుకుందామని అందరూ బయల్దేరాం..." పెద్దాయన మాట కలపకుండా ఉండలేకపోయాడు. కుటుంబ సభ్యుల వివరాలు, ప్రయాణ కారణాన్ని వివరించాడు.

ఎక్కువ మిగలడమంటే ప్రభుత్వాన్ని ఎక్కువ మోసం చేయడమన్నమాట అంటూ వాదనకు దిగేవాడ్నే . కాని మా ఆవిడ హెచ్చరిక గుర్తొచ్చి 'అలాగా' అన్నట్లు చిన్న చిరునవ్వు నవ్వాను.

"నేనేమో పూర్ణా మార్కెట్‌లో వడ్డీ వ్యాపారం చేస్తుంటాను. నేను వ్యాపారం ప్రారంభించిన కొత్తలో తక్కువ వడ్డీకి డబ్బులు ఇస్తానని నేనే జనం దగ్గరకు వెళ్లేవాడ్ని. ఇపుడు జనం నా చుట్టూ తిరుగుతున్నారు ఎంత వడ్డీకైనా అప్పు ఇమ్మని. మనిషిని బట్టి, వాళ్ళ అవసరాలను బట్టి, వడ్డీ రేటు మారుతుంటుంది" అంటూ నవ్వాడు. పాత సినిమాలో నాగభూషణం గుర్తొచ్చాడు నాకు.

పిల్లలవైపు చూపిస్తూ "మనవడూ, మనవరాలు, కాన్వెంట్‌లో చదువుతున్నారు. ఇంగ్లీష్ మీడియంలో" అన్నాడు. ఆయన మాటల్లో గర్వం తొంగి చూసింది.

కాన్వెంట్‌లో తెలుగు మీడియంలో చదివి ఏడుస్తారా అనుకుంటూ "అలాగా" అన్నట్లు మరో చిరునవ్వు నటించాను.

ఇంతలో

"ఏవండీ! అన్నవరం, అన్నవరం" అంటూ పెద్దామె ఏడున్నర శృతిలో అరిచింది.

కంపార్ట్‌మెంటులో వున్న వాళ్ళందరూ కిటికీల వైపు తలలు తిప్పారు. కొందరు చేతులు జోడించి నమస్కరించారు. కొందరు లెంపలేసుకున్నారు.

"సత్యనారాయణ స్వామీ! చల్లగా చూడు తండ్రీ! ఆ వార్డు కౌన్సిలర్‌కు ఇచ్చిన మొండి బాకీ వసూలయ్యేట్టు చూశావంటే నీకు వ్రతం చేయిస్తాను" మనసులో అనుకుంటున్నట్లు బయటకే అనేశాడు ఆ పెద్దాయన.

వచ్చే సంక్రాంతికి రవ్వల నెక్లెస్ నా మెడలోకి వచ్చిందా...కాలి నడకన మెట్లెక్కి నీ దర్శనం చేసుకుంటాను తండ్రీ!" మొక్కుకుంది పెద్దామె.

"నే కోరుకున్నట్లు మాచేత వేరు కాపురం పెట్టించావంటే, మా ఆయన తల నీలాలు సమర్పిస్తాను స్వామీ! ఈ అత్తమామలతో వేగలేక చస్తున్నాను" ఆ గృహిణి నమస్కరిస్తూ అనుకున్న గొణుగొడుకి అర్థం అదే అనిపించింది నాకు.

"పిల్లలూ! దండం పెట్టుకోండి! పరీక్షల్లో ఫస్ట్ క్లాస్ రావాలని!" పిల్లలిద్దరి చేతా నమస్కారాలు పెట్టించింది.

చాలామంది స్వార్థం వల్ల, భయం వల్ల దేవుణ్ణి పూజిస్తారు. అందుకే దేవుడు కూడా తమలాగే స్వార్థ పరుడని భ్రమించి కానుకలు సమర్పించి దేవుడ్ని తృప్తి పరచామనుకుంటారు. వీళ్ళు చేస్తున్న పూజల వెనుక స్వార్థమేగాని, భక్తి భావం ఆధ్యాత్మిక చింతన వుండవు. మనిషి ఆత్మను వికసింపజేసుకోవడం...నిష్కామ చింతనతో భగవంతుని స్మరించడం వీరికి చేతకాదు అనుకుంటూ నాలో నేనే నవ్వుకున్నాను.

'మీరు హైందవేతరులా?' నాలో ఎటువంటి కదలికా లేకపోవడాన్ని గమనించి అడిగాడు కాంట్రాక్టర్.

"కాదే! ఎందుకా సందేహం?"

"మరి మీరు దేవుడికి దండం పెట్టుకోలేదు?" అపచారం జరిగినట్లు ప్రశ్నించాడు.


"ప్రదర్శిస్తేనే భక్తి వున్నట్లా? స్మరిస్తే భక్తి కాదా?" ఎదురు ప్రశ్న వేశాను.

'తల తిక్క మనిషిలా వున్నాడు' అన్నట్లు పెద్దామె నావైపు చురచురా ఓ చూపు విసిరింది.

"ఏం కోరుకున్నారు?" నవ్వుతూనే అడిగాడు కాంట్రాక్టర్.


"కోరుకునే అలవాటు నాకు లేదు. అయినా ఎంతమంది గోడు ఆయన వింటాడు? కోరిన వెంటనే అందరి కోర్కెలూ తీర్చగలడా? రోగం రాకూడదని ప్రజలు కోరుకుంటారు...రోగులు రావాలని డాక్టర్లు కోరుకుంటారు, వర్షాలు కురవాలని రైతులు కోరుకుంటారు...గోడౌన్‌లోని బియ్యం బస్తాలు చెల్లే వరకూ వానలు రాకూడదని వ్యాపారులు కోరుకుంటారు! ఎవరి కోర్కెలను ఆమోదించగలడు? ఎవరికి ఏం కావాలో ఆయనకు తెలుసు, అందుకే నేనేం కోరుకోను!" ఈసారి మనస్ఫూర్తిగా నవ్వుతూనే సమాధానం చెప్పాను.

'నిజంగా తిక్క మనిషే! బొత్తిగా భగవంతుడి మీద నమ్మకం లేదు!' పెద్దామె నాకు వినబడేటట్టే సణుగుతూ వైరు బుట్టల్లోంచి మిక్చర్ డబ్బా, బిస్కట్లు తీసి అందరికీ ఇమ్మని కోడలికి



## ఎన్టీఆర్-తరుణ్‌ల దోస్తీ

ఎన్టీఆర్ జూనియర్‌కు కొంచెం ఎమోషన్స్ ఎక్కువ. ఆవేశం వచ్చినా, అభిమానం వచ్చినా కక్కేస్తాడు. 'నాగ' ఆడియో రిలీజ్ ఫంక్షన్‌కు తరుణ్ కూడా విచ్చేశాడు. మరో యంగ్ హీరో ఉదయ్‌కిరణ్ ఎప్పటిలాగానే గైర్హాజరయ్యాడు.



ఈ సందర్భంగా ఎన్టీఆర్ మాట్లాడుతూ "ఈ సినిమా ఇండస్ట్రీలో నేను మనస్ఫూర్తిగా నా బాధలు, సంతోషాలు చెప్పుకునే క్లోజ్ ఫ్రెండ్ ఎవడైనా ఉన్నాడంటే వాడు తరుణ్" అని తెలిపాడు. తరుణ్ కూడా "ఏంట్రా...ఏంటి చెప్పు..." అంటూ పబ్లిక్‌గా రారా పోరా అని పిలుస్తూ తమ క్లోజ్ ఫ్రెండ్‌షిప్‌ను బయటపెట్టాడు.

అందించింది.

సామర్ల కోట స్టేషన్‌లో ఓ కళ్ళు లేని కబోదిని, కళ్లున్న పదేళ్ళ పాప కంపార్ట్‌మెంట్‌లోకి నడిపించుకుంటూ వచ్చింది. శుష్కించిన శరీరంతో ఆకలి తెచ్చిన అకాల వయోభారంతో అందవికారంగా ఉన్న ఆ అంధుడు ఒక భక్తి గీతం పాడుతున్నాడు. అప్పుడప్పుడూ ఆ పాప ఆ పాటకు వంత పాడుతూ చేయి ముందుకు చాచి అందరి ముందు నుంచి నడుస్తోంది.

'గుడ్డి వాళ్ళకు ధర్మం చేస్తే పుణ్యం వస్తుంది' అని గట్టిగా అంటూ ఓ పాత చిరిగిపోయిన రూపాయి నోటును జేబులోంచి తీసి ఆ పాప చేతిలో పెట్టి నావైపు చూశాడు పెద్దాయన.

నేను పట్టించుకోనట్లు పుస్తకంలోని ఫుట్‌నోట్ చదువుకుంటున్నాను. ఆ పాప చేయి నా ముందుకు వచ్చి ఆగింది. నేను లేచి పైన సర్దిన బేగ్‌లోంచి రెండు యాపిల్స్ తీసి పాప చేతిలో పెట్టాను. ఒక పండు ఆ అంధుని చేతిలో పెట్టి రెండోది తను తీసుకుని మెరిసే కళ్లతో ముందుకు నడిచింది పాప.

రైలు రాజమండ్రి దాటుతోంది. పెద్దామె కోడలి హేండ్‌బేగ్‌లో పెట్టిన గుడ్డ సంచి తీసి అందులోని చిల్లర డబ్బుల్ని పిడికిళ్లతో తీసి, అందరి చేతుల్లోనూ పెట్టి, యుద్ధానికి సిద్ధం కావాలని సైనికులను సన్నద్ధం చేసినట్లు హడావుడి చేసింది. అందరూ పిడికిళ్లలో చిల్లర డబ్బులు పట్టుకున్నారు. శత్రువులు సరిహద్దుల్లోకి రాగానే వారిపై బాంబులు విసిరేందుకు సిద్ధంగా వున్నట్లు అలెర్ట్‌గా నిల్చున్నారు.

కొత్త వంతెన మీద రైలు గోదావరి మధ్యకు రాగానే అందరూ చిల్లర నాణాలను కిటికీలోంచి గోదావరి నదిలోకి విసిరారు. కొన్ని నాణాలు గలగలమంటూ వంతెన మీదా, మరికొన్ని నదిలోనూ పడ్డాయి. నీళ్లల్లో వేసిన వారి కళ్ళల్లో ఏదో సాధించామన్న తృప్తి.

"మీరు కమ్యూనిస్టులా?" కాంట్రాక్టర్ ప్రశ్న.

"కాదు. కార్టూనిస్టుని" నవ్వుతూనే బదులిచ్చాను.


"హాయ్! అయితే బొమ్మలు వేస్తారు. నాకో బొమ్మవేసి పెట్టరూ!" అంటూ పిల్లలిద్దరూ నా దగ్గరకొచ్చారు. పాప తన బ్యాగ్‌లోంచి ఒక నోట్‌బుక్ పెన్సిల్ తీసి నా చేతిలో పెట్టేసింది.

"అంకుల్! మీరు నదిలో డబ్బులు వేయలేదే?" అడిగాడు బాబు.

"అంకుల్‌ది అంతా వితండవాదంలేరా! అలా చిల్లర వేస్తే గోదావరి తల్లి శాంతించి మనల్ని క్షేమంగా నది దాటిస్తుందని తెలియదు పాపం!" జాలీ, వెటకారం రెండూ మేళవించిన స్వరంతో అంది పెద్దావిడ.

ఇక నేను సమాధానం ఇవ్వక తప్పదనిపించింది.

"అమ్మా! మీ నమ్మకాలను అగౌరవపరచను. మిమ్మల్ని అలా డబ్బులు వేయకూడదని అనను, మింటింగ్ మిషన్‌లో తయారైన లోహపు నాణాలకు ప్రకృతి వరంగా పారే గోదావరి నదికీ లింక్ ఎవరు పెట్టారో తెలియదు గాని మొన్నా మధ్య పేపర్లో చూసేవుంటారు. రైలు వెళ్లిన వెంటనే ఆ నాణాల కోసం నదిలో దూకి వెతుకుతూ ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఆ మధ్య నదిలో ఇసుక దిబ్బలు






"దొంగల సంఘం" సినిమా తీస్తే దాని "టైటిల్" ఎలా వుంటుంది?

"దోచుకు తిందాం...రా!"

✳ ✳ ✳

"ఆర్థికశాఖా మంత్రి" ఎందుకు?

డబ్బులు "లెక్క" పెట్టుకోవడానికి!

✳ ✳ ✳

"ఆంధ్ర రాష్ట్రం" దేనికి "ప్రసిద్ధి"?

"ఖాళీ ఖజానా"కి!

✳ ✳ ✳

"మేక"కీ, "పులి"కీ "తేడా" ఏమిటి?

మనం "మేక"ని తింటే, "పులి" ఆ మేకనీ, మనల్నీ కలిపి తింటుంది!

✳ ✳ ✳

"ప్రభుత్వ కార్యాలయాలు" ఎందుకు?

"ఫైళ్ళ"తో నింపడానికి!

✳ ✳ ✳

"మందు బిళ్ళలు" దేనికి?

జేబులు "ఖాళీ" చేసుకోవడానికి!

✳ ✳ ✳

చొక్కాలకీ, పాంట్లకీ "జేబులు" ఎందుకు?

"జేబు దొంగలు" బ్రతకడానికి!

✳ ✳ ✳

"వెయిటింగ్ రూమ్స్" ఎందుకు?

"చెత్తా-చెదారం" వెయ్యడానికి!

✳ ✳ ✳

కేంద్ర, రాష్ట్ర "బడ్జెట్లు" దేనికి?

పన్నులతో ప్రజల బుర్ర "రామకీర్తన"పాడించడానికి!

తొలగించే సిబ్బందికి దొరికిన డబ్బులు పంచుకోవడంలో తేడాలొచ్చి కొట్టుకొని ప్రాణాలు మీదికి తెచ్చుకున్నారు. తెలిసి...తెలిసి...నేను తప్పు చేయలేను. ఇలా నీళ్లపాలు చేసే సొమ్మును కొంత మొత్తంగా ఏ అనాథాశ్రయానికో, వృద్ధుల శరణాలయానికో ఇస్తే వాళ్ళకు ఒక రోజు తిండి పెట్టినవాళ్ళమవుతారు. ఆలోచించండి!" అన్నాను.

ఆమె జవాబుకోసం ఎదురు చూడకుండా శ్రీశ్రీ పుస్తకం మీద ముఖచిత్రంలోని శ్రీశ్రీ బొమ్మను పాపనోట్‌బుక్‌లో గీయడం ప్రారంభించాను.

"అంటే మేం చేస్తున్నవన్నీ అర్థం లేని పనులా?" పెద్దామె తగాదాకు దిగుతున్నట్లు అంది.

"అని నేను అనను. ముందే చెప్పానుగా! మీ నమ్మకాన్ని అగౌరవపరచనని...అయితే పిల్లల చేత కూడా ఇటువంటి పనులు చేయించి వాళ్లను ఆలోచించనివ్వకుండా అడ్డు పడడమే నాకు బాధ కలిగిస్తోంది" అన్నాను కాస్త కటువుగానే.

పెద్దవాళ్ళిద్దరూ ముఖాలు చిట్లించుకున్నారు.

అత్తమామల పనులన్నీ అర్థం లేనివేనన్న నిశ్చితాభిప్రాయం గల ఆ గృహిణి మాత్రం మెరిసే కళ్ళతో నన్ను చూసింది.

కాంట్రాక్ట్ పనుల్లో కాసులు రప్పించుకోవడం తప్ప వీటి గురించి ఆలోచించే తీరికే తనకు లేనట్లు మిక్చర్ నోట్లో వేసుకుని నములుతున్నాడు కాంట్రాక్టర్.

రైలు పరుగులు తీస్తోంది. నోట్‌బుక్‌లో శ్రీశ్రీ బొమ్మ పూర్తి చేసి పాప చేతిలో పెట్టాను.

రైలు విజయవాడ స్టేషన్‌లో నెమ్మదిగా ఆగుతోంది. నేను కిటికీ లోంచి బయటకు చూశాను. పక్క ప్లాట్‌ఫారమ్ మీది నుంచి ఓ రైలు కదిలి వెళ్ళిపోతోంది.

"అరెరె! అది నేను ఎక్కాల్సిన రైలు! వెళ్ళిపోతోందే...మిస్సయ్యాను" అంటూ గాబరాగా లేచి పైనున్న బేగ్ అందుకున్నాను.

"మంచి పనయింది. అంతే కావాలి!!" పెద్దవాళ్ళిద్దరితో పాటు కాంట్రాక్టర్ కూడా ఆనందంగా అన్నాడు.

ఒక్కసారి వాళ్లవైపు జాలిగా నవ్వుతూ చూశాను."ఎదుటి వ్యక్తి బాగుపడాలన్న ఆలోచనకు మించిన భక్తి భావం, వుండదు...దైవంతో పాటు మనిషినీ నమ్మండి...సాటి మనిషి బాగు పడాలని కోరుకోండి. వయస్సు పెరిగ్గానే సరికాదు...మనసు పెరగాలి. మీరు అనుకుంటున్నట్లు అది నేను మారవలసిన రైలు కాదు! నా రైలుకి ఇంకా గంట టైముంది..." అంటూ కంపార్ట్‌మెంట్‌లోంచి కిందకు దిగాను.

నోళ్లు తెరిచి కళ్లల్లో ఆశ్చర్యాన్ని నింపుకుని వాళ్ళు నావైపే చూస్తుంటారని నాకు తెలుసు. నేను మాత్రం వెనక్కి తిరిగి చూడలేదు. నా రైలు వచ్చే ప్లాట్‌ఫారమ్ వైపు నడిచాను. మా ఆవిడ హెచ్చరించినట్లు ఈసారి రైలు ప్రయాణంలో సంభాషణ సంఘర్షణకు దారి తీయకుండానే ముగిసినందుకు సంతోషిస్తూ.